

మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
శనివారం | 29 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 5


# పరిపాటికి లేరెవరు సాటి




### హర్యానా గవర్నర్ దత్తాత్రేయ

### ఘనంగా పరిపాటి జనార్ధన్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ

జమ్మికుంట, ఏప్రిల్ 28 (మనం న్యూస్)ః అనునిత్యం ప్రజా శ్రేయస్సు కోసం తపిస్తూ, అందరి బాగు కోసం పాటుపడిన మాజీ శాసనసభ్యులు పరిపాటి జనార్ధన్ రెడ్డికి సాటి ఎవరూ లేరని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. జమ్మికుంట ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రం, గ్రామ నవనిర్మాణ సమితి వ్యవస్థాపకులు, మాజీ ఎమ్మెల్యే పరిపాటి జనార్ధన్ రెడ్డి విగ్రహాన్ని శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరిపాటి జనార్దన్ రెడ్డి ఎన్నో మహోన్నత విలువలు కలిగిన గొప్ప నాయకుడని, సోషలిస్ట్ భావజాలాలు కలిగి ఉన్నా కూడా అనునిత్యం ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడిన మేరునగం అని అలాంటి మహోన్నత వ్యక్తి విగ్రహాన్ని ఆవిష్కరించడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. ఎమర్జెన్సీ సమయం నుండి తనకు జనార్ధన్ రెడ్డితో పరిచయం ఉందని, ఆ సమయంలో ఇద్దరం అరెస్ట్ అయ్యామని గుర్తు చేసుకున్నారు. జనార్దన్ రెడ్డి ఏ రోజు కూడా కక్షా రాజకీయాలకు పాల్పడకుండా మహోన్నతంగా పేద ప్రజల కోసం పాటుపడ్డ త్యాగశీలి అని కొనియాడారు. నిరుపేద రైతులకు 500 ఎకరాల భూమిని ఇచ్చి ఆనాటి రోజులలో ఆధునికంగా ఎలా వ్యవసాయం చేయాలో మెలకువలు నేర్పిన దీశాలి అన్నారు. కుష్టు రోగులకు సేవలు చేసిన మహానుభావుడని, రాజకీయాలకు అతీతంగా విద్య, వైద్యం, వ్యవసాయంలో వినూత్నంగా ఆలోచన చేసేవారన్నారు. భూసార పరీక్షలు, డ్రోన్ వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం ఇవన్నీ జనార్ధన్ రెడ్డి ఆనాడే చేశారన్నారు. సేంద్రియ, డ్రోన్, భూసార పరీక్షలు వీటిని రైతులు నిత్యం పాటించి కెవికె వారి



సలహాలు సూచనల మేరకు రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మెరుగుపరచుకోవాలన్నారు . ఈ కేవికే ను ఒక స్ఫూర్తి కేంద్రంగా జనార్దన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా తయారు చేయడానికి నేను తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఆయన మొదటి ఎన్నికల ప్రచారంలో నాగలి గుర్తుతో ఆయన్ను ఎత్తుకుని తమ ఊరికి తీసుకువచ్చింది గుర్తు చేసుకున్నారు. తనకు భాష, సంస్కృతి, సంప్రదాయం నేర్పించారన్నారు. జనార్ధన్ రెడ్డి ఈ మట్టిబిడ్డ అని చెప్పుకోవడానికి గర్విస్తున్నానన్నారు. అనంతరం కె వి కే లో సేవలందించిన శాస్త్రవేత్తలకు ,ఆదర్శ రైతులకు బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు . కార్యక్రమంలో మాజీ ప్రధాని పివి నరసింహారావు కుమార్తె ఎమ్మెల్సీ సురభి వాని దేవి ,పాట్నా రాజ్యసభ సభ్యులు అనిల్ హెగ్డే ,ఏకలవ్య ఫౌండేషన్ అధినేత చంద్రశేఖర్ రెడ్డి , విజయ గోపాల్ రెడ్డి ,పరిపాటి రవీందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులు, కెవికె శాస్త్రవేత్తలు , రైతులు పాల్గొన్నారు.

### ఘనంగా ప్రారంభమైన

## పోలీసుల వార్షిక క్రీడలు



సిరిసిల్ల, ఏప్రిల్ 28 (మనం న్యూస్)ః సిరిసిల్ల పట్టణంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన పోలీసుల వార్షిక క్రీడలను ఎస్పీ అఖిల్ మహాజన్ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాగా ఆవిర్భవించిన నాటి నుంచి మొట్టమొదటి సారిగా నిర్వహిస్తోన్న స్పోర్ట్స్ మీట్ ను రెండు రోజుల పాటు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ పతాకాన్ని ఎగురవేసిన **మిగతా 2లో..**

## ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలి

### కరీంనగర్ కలెక్టర్ కర్ణన్

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 28 (మనం న్యూస్)ః జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్వి.కర్ణన్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్లపై అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తేమ శాతాన్ని బట్టి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ఏరోజుకారోజు తరలించాలని సూచించారు. ప్రారంభించిన కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని, అవసరం మేరకు కేంద్రాల వారిగా వాహనాలు, హమాలీలను ఎర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతిరోజు ధాన్యం కొనుగోలు వివరాలను నమోదు చేయాలని, ఎక్కడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా మండలాల వారిగా ఇంచార్జీలు, తహసీల్దార్లు సమీక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్, డిసిఓ శ్రీమాల, డిఆర్డిఓ శ్రీలీలా, మార్కెటింగ్ అధికారి పద్మావతి, సివిల్ సప్లయి అధికారి శ్రీకాంత్, డిసిఎస్ఓ సురేష్, రైస్ మిల్లుల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## ముత్తారంలో పంచాయతీ కార్యదర్శుల సమ్మె



ముత్తారం,ఏప్రిల్ 28 మనం న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని రాష్ట్రవ్యాప్తంగా పంచాయితీ కార్యదర్శుల పిలుపుమేరకు ముత్తారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు శుక్రవారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు విధులను బహిష్కరించి సమ్మె కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు తిరుపతి, పంచాయితీ కార్యదర్శులు సంతోష్,జీవన్ శ్యాం ప్రసాద్‌రామ్, చందర్, సతీష్,స్వప్న,సంధ్య, ప్రవళిక,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన పోలీసుల వార్షిక క్రీడలు




మొదటి పేజీ తరువాయి..

అనంతరం క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉన్నప్పటికీ, క్రీడల్లో పాల్గొనడం నూతనోత్సాహాన్ని నింపుతుందన్నారు. ఆటల్లో గెలుపోటములనేవి సహజమని, విజయాపజయాల కంటే టీమ్ స్పిరిట్ గొప్పదన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలి అని క్రీడల వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. క్రీడలు అంటేనే ఒక పండుగ వాతావరణమని, సిబ్బంది 24 గంటలు విధులు నిర్వహించడం వల్ల ఆరోగ్యం పై శ్రద్ద పెట్టలేక పోతుంటారని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రారంభమైన తరువాత జిల్లాలో మొదటి సారిగా నిర్వహిస్తున్న ఈ పోటీల్లో అందరూ గేమ్ స్పిరిట్ తో పాల్గొనాలని ఎస్పీ సూచించారు. అనంతరం ఎస్పీ షటిల్, టేబుల్ టెన్నిస్, క్యారం సిబ్బందితో కలసి ఆడి అందరిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు విశ్వప్రసాద్, నాగేంద్ర చారి, రవికుమార్, సిఐలు అనిల్ కుమార్, ఉపేందర్, మొగిలి, వెంకటేష్, బన్సీలాల్, కిరణ్, కరుణాకర్, మధుకర్, ఆర్ఐలు రజినీకాంత్, కుమారస్వామి, యాదగిరి, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎఐఎస్బీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం




కరీంనగర్, ఏప్రిల్ 28 (మనం న్యూస్): రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా స్టూడెంట్ బ్లాక్ ఆధ్వర్యంలో నగరంలోని తెలంగాణ చౌక్‌లో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగాఎఐఎస్బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వ వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రోజు రోజుకి ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలహీనపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న దాదాపు నాలుగు వేల కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేసి విద్యార్థులను, కళాశాల యాజమాన్యాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభం ముందే అన్ని మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యారంగంపై ప్రభుత్వం సవతితల్లి ప్రేమ చూపిస్తే వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. టిఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ విచారణలో కాలయాపన చేయడం పద్ధతి కాదని భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాల్సిన భాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్బీ రాష్ట్ర కార్యదర్శి మొలుగూరి హరికృష్ణ, జిల్లా నాయకులు కాశపాక వినోద్, రమేష్ యాదవ్, మొలుగూరి అరుణ్ తేజ, శ్రీధర్, అజయ్, విశాల్, పవన్, అజయ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# మే 7న బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు హైదరాబాద్‌కు రాక

### విద్యా వైద్యం,ఉపాధితోనే బహుజనులకు న్యాయం

### దాసరి ఉష బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జి



కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్ 28 మనం న్యూస్ : కాల్వశ్రీరాంపూర్ మండల లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన మహేష్,సుదర్శన్ రెడ్డి,భూం రెడ్డి, చంద్రయ్య, లింగయ్య, అశోక్, ఓదేలు, రాములు ,కొమురయ్య, చెరలు,కుమార్, మురళీ ,పలువురు వివిధ పార్టీల యువకులు,నాయకులు హమాలీలు,మహిళలు పెద్ద ఎత్తున 70 మందికిపైగా శుక్రవారం బహుజన్ సమాజ్ పార్టీలో చేరారు. వారికి బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి ఉష కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ బిఆర్ఎస్ బిఆర్ఎస్ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన పూర్తిగా విఫలమైందని గడిచిన 9 ఎండ్లలో ఆయన అన్ని వర్గాల ప్రజలను కేవలం గొర్రెల,బర్రెలకే పరిమితం చేస్తూ బహుజనలను మోసం చేస్తున్నారని,నాణ్యమైన విద్య, వైద్యంనికి మనల్ని దూరం చేస్తున్నారని,బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు జెహంజీ కుమారి మాయావతి మే 7 వ తేదీన హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో తెలంగాణ భరోసా సభకు రానున్నట్లు మోసపోయిన తెలంగాణ ప్రజలకు భరోసా కల్పించేందుకు తెలంగాణ భరోసా సభకు వస్తున్నారని సభను విజయవంతం చేయాలని దాసరి ఉష పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోశాధికారి ఎండీ రియాజ్,కాల్వశ్రీరాంపూర్ మండల అధ్యక్షులు కుమ్మరి కుంట రవికుమార్ ,కాల్వశ్రీరాంపూర్ గ్రామ మహిళ కన్వీనర్ శారశ,కోరే కిరణ్,అల్లపటి రాము,చినవేని నవీన,ఈర్ల స్రవంతి,భీమరి మానస,దిడ్డి సురేష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్య వైఖరితో ఆమేడ దూరంలో మైదం బండ

### రైతు వేదికకు దారేది..?

### సమస్యల గుదిబండగా మైదంబండ

### పల్లె ప్రకృతి వనానికి పర్యవేక్షణ కరువు





ముత్తారం,ఏప్రిల్ 28 మనం న్యూస్ : రైతుల సమస్యలు నేరుగా అందుబాటులో ఉండి అధికారులు తెలుసుకునేందుకు,రైతులంతా ఒక్కచోట చేరి సామూహికంగా సాగు గురించి ముచ్చటించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు వేదికలు నేడు అధికారుల పర్యవేక్షణ లోపంతో వెలవెలబోతున్నాయి. ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామంలో నిర్మించిన రైతు వేదికకు వెళ్లేందుకు కనీసం దారి కూడా లేకుండా రైతువేదిక తలుపులు తెరుచుకోకుండా ఉన్నాయి. రైతువేదికకు తలుపులు మూసి ఉన్నా లోపల మాత్రం ఫ్యాన్లు తిరిగుతూనే ఉన్నాయి. తలుపులు మూసేప్పుడు విద్యుత్ ఆదా చేయడం కోసం ఫ్యాన్లు కూడా కట్టేయకుండా అలానే వదిలేయడమే అధికారుల పర్యవేక్షణ లోపానికి నిదర్శనం అని చెప్పవచ్చును. తాగునీటి సౌకర్యం,మరుగుదొడ్ల వసతులు లేక నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి. మైదంబండలో ఎటు చూసినా నిర్లక్ష్యానికి నిలువుటద్దంలా పాఠశాలకు ఆనుకొని ఉన్న మూల మలుపు వద్ద ఇంకుడుగుంతలు తీసి మీద పైకప్పు వేయడం మరిచారు. డ్రైనేజీలు చెత్తాచెదారంతో నిండి పూడికతీత జరగక దుర్గంధంతో వీధులన్నీ మురికి కూపంగా ఉన్నాయని,రోగాల బారిన పడి ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. హరితహారంలో భాగంగా మొక్కలు పెంచేందుకు నర్సరీలు ఏర్పాటు చేయగా నర్సరీల నిర్వహణ సరిగ్గా లేక మొక్కలకు కావలసిన నీరు,ఎండ నుండి రక్షణగా గ్రీన్ షేడ్ నెట్ కూడా లేక ఎండిన మొక్కలు దర్శనమిస్తూ నిర్లక్ష్యానికి నిలబడద్దంలా కనిపిస్తున్నాయి. పల్లెల్లో ఆహ్లాదం కోసం పల్లె ప్రజలు సేద తీరేందుకు పల్లె ప్రకృతి వనాలను నిర్మించగా నిర్వహణలోపంతో పచ్చదనం లేక ఎండిన చెట్లతో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. మైదంబండ గ్రామ ప్రధాన రహదారి వెంట ఉన్న విద్యుత్ లైన్ పూర్తిగా ప్రమాదకరంగా చెట్లతో నిండి విద్యుత్ తీగలను చెట్ల కొమ్మలు తాకుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే మైదంబండ లోని సబస్యల పరిష్కారానికి దృష్టి సారించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# మైనార్టీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు పారదర్శకంగా అందించాలి

### బిజెపి మైనారిటీ మోర్చా మండల అధ్యక్షులు సయ్యద్ షరీఫ్



చిగురుమామిడి, ఏప్రిల్ 28 (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన మైనారిటీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు పారదర్శకంగా అందించాలని కోరుతూ బిజెపి మైనారిటీ మోర్చా మండల అధ్యక్షులు సయ్యద్ షరీఫ్ స్థానిక ఎంపిడివోకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరి ఒత్తిడికి తలొగ్గకుండా, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా, ప్రజాప్రతినిధులు సూచించిన వారికి కాకుండా కేవలం లక్కీ డ్రా ప్రాతిపదికన సర్టిఫికేషన్ చేయాలన్నారు. ఒకే రోజు ఇంటర్వ్యూలు, సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమాలు ముగించి, అందరి ముందు లక్కీ డ్రా ద్వారా పేదలైన లబ్ధిదారులను రుణాలకు ఎంపిక చేయాలని కోరారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలో సైతం లబ్ధిదారులు ఎక్కువ ఉన్నందువల్ల లక్కీడ్రా ప్రాతిపదికన లబ్ధిదారులను ఎంపిక చేసిన విషయాన్ని షరీఫ్ గుర్తు చేశారు. నిబంధనల ప్రకారమే లబ్ధిదారుల ఎంపిక జరగాలని, లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## అన్నదాతలను అన్ని విధాలా ఆదుకుంటాం ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు



మెట్‌పల్లి, ఏప్రిల్ 28 (మనం న్యూస్)ః అకాల వర్షాల వల్ల నష్టపో యిన రైతులు ఆందోళన చెందవద్దని, రాష్ట్రంలోని అన్న దాతలను ఆదుకు నేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంద ని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు తెలిపారు. శుక్రవా రం ఆయన మీడియాతో మా ట్లాడుతూ వర్షాల కారణంగా ధాన్యం తడిసినప్పటికీ, ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతన్నల కు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండానే కెసిఆర్ ప్రభుత్వం అన్ని ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, వాటిని సద్వినియోగం చేసుకుని రైతులు ప్రయోజనం పొందాలని సూచించారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని సిఎం కెసిఆర్ ప్రకటించారని, ఈ మేరకు జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారన్నారు. ప్రభుత్వ పరంగా సర్వే నిర్వహించి నష్టపోయిన వారందరికీ పరిహారం అందించనున్నట్లు విద్యాసాగర్ రావు తెలిపారు.

# పింగిళి అంకూస్ విగ్రహావిష్కరణ

జమ్మికుంట, ఏప్రిల్ 28 (మనం న్యూస్)ః జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కెడిసిసి వైస్ చెర్మన్ పింగిళి రమేష్ తండ్రి అంకూస్ విగ్రహాన్ని ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్యలు శుక్ర వారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్, సీనియర్ నాయకులు దేశిని కోటి, సరిగొమ్ముల వెంకటేష్, ఒల్లాల శ్రీనివాస్ గౌడ్, గ్రామ సర్పంచ్ పింగిలి రమాదేవి రమేష్ , జెడ్పీటీసీ సభ్యులు శ్రీరామ్ శ్యామ్, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు కనపర్తి లింగారావు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



## రేణుక ఎల్లమ్మ ఆలయానికి విరాళం



చిగురుమామిడి, ఏప్రిల్ 28 (మనం న్యూస్)ః చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధిలో భాగంగా సింహద్వారం పై విగ్రహాల ఏర్పాటు కోసం అదే గ్రామానికి చెందిన బట్టు లక్ష్మి మల్లయ్య దంపతులు పది వేల రూపాయల విరాళాన్ని అందించారు. ఈ మేరకు సుందరగిరి గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి సంపత్ గౌడ్‌కు శుక్రవారం పదివేల రూపాయల నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ తాళ్లపల్లి చిన్న రాజయ్య, గౌడ సంఘం డైరెక్టర్లు కక్కర్ల సంజీవ్, బొమ్మగాని రాజు, కక్కర్ల వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి రవీందర్, బత్తిని సత్తయ్య, తాళ్లపల్లి వెంకన్న, కక్కర్ల రాములు, కక్కర్ల శ్రీనివాస్, బుర్ర సంపత్, కక్కర్ల లక్ష్మణ్, కక్కర్ల సమ్మయ్య, ముంజ లక్ష్మణ్ గ్రామ ప్రజలు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న మామిడి తోటలను పరిశీలించిన అధికారులు



చిగురుమామిడి, ఏప్రిల్ 28 (మనం న్యూస్)ః చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న మామిడి తోటలను మండల ప్రత్యేక అధికారి నతనియల్, మండల వ్యవసాయ అధికారి కె రంజిత్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారి కె శ్రీనివాస్, దిలీప్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## వస్త్ర పరిశ్రమ బంద్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 28 (మనం న్యూస్)ః వచ్చే నెల ఒకటవ తేదీన తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ బంద్ వాల్ పోస్టర్‌ను యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్ , జిల్లా అధ్యక్షులు కోడం రమణలు శుక్రవారం ఆవిష్కరించారు. సిరిసిల్లలోని సిఐటియు కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేడే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో జిల్లాలో కార్మిక వర్గ ఐక్యత చాటే విధంగా ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. మే 1న పోరాట అమరవీరులకు నివాళ్లు అర్పించిన అనంతరం సాయంత్రం 4 గంటలకు స్థానిక కొత్త బస్టాండ్ నుండి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కార్మిక మహా ప్రదర్శన నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో జిల్లాలోని కార్మికులు, కష్టజీవులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా సమస్యల పరిష్కారం కోరుతూ మే 1వ తేదీన నిర్వహించనున్న సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ బంద్ కార్యక్రమానికి పవర్ లూమ్ కార్మికులు, అనుబంధ రంగాల వార్పిన్, వైపని, టెక్స్‌టైల్ పార్క్ కార్మికులు, జాఫర్లు, ఆసాములు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని రమేష్, రమణలు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, నాయకులు సిరిమల్ల సత్యం, నక్క దేవదాస్, గుండు రమేష్, శ్రీపతి మునిందర్, ఓడ్నాల వీరేశం, బెజుగం సురేష్, బింగి సంపత్, సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నామ మహా యజ్ఞం వాల్ పోస్టర్ ఆవిష్కరణ



కరీంనగర్, ఏప్రిల్ 28 (మనం న్యూస్)ః కొండగట్టు క్షేత్ర సమగ్ర అభివృద్ధి, సర్వజన సంక్షేమం కోసం మే 6వ తేదీన కొండగట్టులో నిర్వహించనున్న శ్రీ రామ నామ మహా యజ్ఞం యొక్క పోస్టర్‌ను బిజెపి జాతీయ నాయకులు, కొండగట్టు ఆంజనేయ దేవాలయ పరిరక్షణ సమితి కన్వీనర్ పొల్సాని సుగుణాకర్ రావు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బేతి మహేందర్ రెడ్డితో పాటు దేవాలయ పరిరక్షణ సమితి సభ్యులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీరాముల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



కరీంనగర్, ఏప్రిల్ 28 (మనం న్యూస్)ః భారతీయ జనతా యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాముల శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్థానిక మెడికవర్ హాస్పిటల్ నిర్వాహకుల సౌజన్యంతో నగరంలోని 29వ డివిజన్ పరిధిలోని నాయి బ్రాహ్మణ వీధిలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డివిజన్ లోని ప్రజలకు బిపి, షుగర్, ఈసీజీతో పాటు ఇతర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రజల జీవనశైలి, ఆహార అలవాట్లతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. అతి చిన్న వయసులోనే అనేకమంది అనారోగ్యాల బారినపడుతున్నారన్నారు. వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్యంగా ఉండడానికి వైద్యులచే సలహాలు అందించేందుకు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు వైద్యుల సూచనల మేరకు తగిన జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని శ్రీకాంత్ తెలిపారు.

## మన ఊరు మన బడి పనులను పరిశీలించిన డిఇవో



ఇల్లంతకుంట, ఏప్రిల్ 28 (మనం న్యూస్)ః మండలంలో మన ఊరు మన బడి పథకం కింద నిర్వహిస్తోన్న అభివృద్ధి పనులను జిల్లా వి ద్యాధికారి రమేష్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సం దర్భంగా ఆయన ఇల్లంతకుంట జడ్పీ హైస్కూల్‌తో పాటు ఇతర పాఠ శాలలను పరిశీలించి, విద్యార్థుల యూనిఫారాల వివరాలతో పాటు మన ఊరు మన బడి అభివృద్ధి పనుల పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీలు నర్సయ్య, మల్లేశం, సిసిఓ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్టాపనకు ముస్తాబవుతున్న పెద్దమ్మతల్లి ఆలయం

## మే నెల చివరి వారంలో జాతరకు ఏర్పాట్లు

చిగురుమామిడి, ఏప్రిల్ 28 (మనం న్యూస్): ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ పెద్దమ్మతల్లి ఆలయాన్ని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో దాదాపు 60 లక్షల రూపాయల వ్యయంతో అద్భుతంగా నిర్మిస్తున్నారు. వచ్చే నెల చివరి వారంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంతో పాటు జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయం పై కష్ణార్జున రథం, సింహాలు, పంచ పాండవులు, ముదిరాజుల వత్తిలో భాగంగా సీతా ఫలాలతో ఉన్న మహిళ తదితర విగ్రహాలు ఎంతో ఆకట్టుకునే చూపరులను ఆలోచింపజేస్తున్నాయి. పోతరాజు విగ్రహం,పెద్దిరాజు, తదితర విగ్రహాలను అద్భుతంగా తయారు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆలయ కమిటీ చైర్మన్ మామిడి శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు మామిడి సంపత్ మాట్లాడుతూ బొమ్మనపల్లి నుండి రాములపల్లికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన దాదాపు 10గుంటల స్థలంలో పెద్దమ్మతల్లి ఆలయాన్ని నిర్మిస్తున్నామని చెప్పారు. ఈ ఆలయం నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తున్నట్లు, మే నెల చివరి వారంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టతో పాటు,జాతరను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని,ముదిరాజుల అందరం ఐక్యతతో జాతర ఏర్పాట్లకు ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు.దాదాపు రెండు లక్షల 50వేల రూపాయలతో ఆలయంలో ఫ్లోరింగ్ పనులను ఎమ్మెల్యే సతీష్ కుమార్ చేయిస్తున్నట్లు చెప్పారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు ముదిరాజులు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఎవరైనా పెద్దమ్మ తల్లి భక్తులు, గ్రామస్తులు విరాళాలు ఇవ్వదలుచుకుంటే వస్తు రూపేన, ధన రూపేనా అందజేసి ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారు కోరారు.




త్వరలో జరగనున్న పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట,జాతరకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ మామిడి మల్లయ్య, సెక్రటరీ మామిడి సంజీవ్, మామిడి చంద్రమౌళి,పెండేల ఎల్లయ్య, మామిడి రాజయ్య,మామిడి కుమార్,కుందేళ్ళ కుమార్, సొసైటీ మెంబర్ వైస్ ప్రెసిడెంట్ కీసర రాజ్ కుమార్, సెక్రటరీ ఎండ్రి రాజు, పెండ్యాల గురువయ్య, మామిడి రాజయ్య, మామిడి వెంకటేష్,మామిడి రాజు,మామిడి అంకుష్,మామిడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపిని ఘనంగా సన్మానించిన ప్రజాప్రతినిధులు



తిమ్మాపూర్, ఏప్రిల్ 28 (మనం న్యూస్): కేంద్ర ప్రభుత్వం అందించిన నానాజీ దేశ్ ముఖ్ సరోత్తమ్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కార్ లో భాగంగా తిమ్మాపూర్ జాతీయ ఉత్తమ మండలంగా ఎంపిక కాగా, ఇటీవల ఢిల్లీలో అవార్డును అందుకున్న ఎంపిపి కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డిని మండలంలోని ప్రజాప్రతినిధులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పోరండ్ల సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి స్వామిరెడ్డి, కార్పొరేటర్ సల్ల శారద రవీందర్, కేడిఆర్ యువసేన అధ్యక్షులు వావిలాల విజయ్, ఆధ్వర్యంలో ఎంపిపి కేతిరెడ్డి వనిత-దేవేందర్ రెడ్డి దంపతులకు గజమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయ కులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, సర్పంచ్ దుండ్ర నీలమ్మ-రాజయ్య, ఎంపిటిసి వేల్పుల మమత, కేడిఆర్ యువసేన అధ్యక్షులు వావిలాల విజయ్, యూత్ అధ్యక్షులు మాదన రాజేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు పోతు రాజుల దేవేందర్, ఎడ్ల బుచ్చిరెడ్డి, ఉపసర్పంచ్ కేతిరెడ్డి తిరుపతిరెడ్డి, మాతంగి లక్ష్మణ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జాప శ్రీనివాసరెడ్డి, పొన్నం అనిల్ గౌడ్, గాజ సాగర్, కేడిఆర్ వ్యవస్థాపకులు నగునూరి వంశీ, వేల్పుల మల్లయ్య, వీరేందర్, సర్పంచ్ బొజ్జ తిరుపతి, రెడ్డి తిరుపతి రెడ్డి, మాశెట్టి శివకృష్ణ, పొన్నాల సంపత్, గడ్డి రమేష్, బొర్ర రవీం దర్, గడ్డి అనిల్, మాతంగి అంజయ్య, ఉప సర్పంచ్ సతీష్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## పారమిత పాఠశాల విద్యార్థులచే..

# వేసవిలో జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం

### ముగింపు కార్యక్రమంలో

### విద్యార్థులను అభినందించిన ప్రసాదరావు



కరీంనగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 28 (మనం న్యూస్): స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నగర ప్రజలకు గత నాలుగు రోజులుగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల చివరి రోజైన శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు హాజరై అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారికి సర్టిఫికెట్లను అందించారు. అవగాహనా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గత నాలుగు రోజులు గా నగరంలోని జ్యోతిరావు పులే మైదానం, శాతవాహన విశ్వ విద్యాలయ ప్రాంగణం, శ్రీ రాజరాజేశ్వర డిగ్రీ కళాశాల మైదానం,



అంబేద్కర్ స్టేడియం, మానేర్ డ్యామ్ లకు బృందాలుగా వెళ్ళి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయా మైదానాలలో వ్యాయామం కొరకు వచ్చే పట్టణ ప్రజలతో మాట్లాడిన విద్యార్థులు, రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో తీసుకో వలసిన జాగ్రత్తలు, అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన, వడదెబ్బ సమయంలో తీసుకోవలసిన ఆహార నియమాలు, ఈత కొలనులో తీసుకో వలసిన జాగ్రత్తలు, నిత్యం ఫోన్ ల ఉపయోగాన్ని పక్కనబెట్టి పుస్తక పఠనం వైపు దృష్టి సారించడం,నిజ జీవితంలో పండ్లు, ఫలాల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమ ముగింపు వేడుకలను నిర్వహించిన యాజమాన్యం, అవగాహన కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన విద్యార్థులను అభినందించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రశ్మిత, అనూకర్ రావు, ప్రసూన, వి.యు.యం ప్రసాద్, రాకేశ్, వినోద్ రావు, ప్రినిపాల్ సంజయ్ భట్టాచార్య, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు రబీంద్రపాత్రో, హరిప్రియ, రాచెల్, రాము, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరం ప్రారంభం

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 28 (మనం న్యూస్): సిరిసిల్ల పట్టణంలోని ఒకటవ వార్డులో కౌన్సిలర్ పోచవేని సత్య ఎల్లయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు గడ్డం నరసయ్యలు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిందం కళ మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఏడు రోజులపాటు నిర్వహించ నున్న కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కంటి సమస్యలున్న 18 ఏళ్లు పైబడిన వారంతా పరీక్షలు చేయించుకుని అవసరమున్న వారు కళ్లద్దాలు, శస్త్ర చికిత్సలను ఉచితం చేయించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, ఎమ్మార్వో విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులు బూర తిరుపతి, నాయకులు బూర యాదగిరి, గుగ్గిల అజయ్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ నాయకుల వర్గ పోరుతో అధ్వాన్నంగా మార్కెట్ పరిసరాలు

### అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిన మున్సిపల్ గెస్ట్ హౌస్

### సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి

కరీంనగర్, ఏప్రిల్ 28 (మనం న్యూస్): నగరంలోని ప్రధాన కూరగాయల మార్కెట్, మున్సిపల్ అతిథి గృహం పరిసరాలు పూర్తి అధ్వాన్నంగా తయారైన సంబంధిత నగర పాలక సంస్థ అధికారులు కన్నెత్తి చూడడం లేదని కరీంనగర్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ ప్రాతినిధ్యం వహిస్తోన్న డివిజన్‌లో బిఆర్ఎస్ నాయకుల మధ్య ఉన్న విబేధాల కారణంగా అభివృద్ధి కుంటుపడుతోందని ఆరోపించారు. ఈ డివిజన్‌లోనే ఉన్న ప్రధాన కూరగాయల మార్కెట్ మురిగి కూపంగా తయారైందని, మున్సిపల్ గెస్ట్ హౌస్ అసాంఘిక కార్యకలాపాలకు వేదికగా మారిందన్నారు. శుక్రవారం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి కూరగాయల మార్కెట్, మున్సిపల్



అతిథి గృహ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కూరగాయల మార్కెట్ పరిసరాల్లోని మురుగునీటి కాలువను తవ్వి వదిలేసి రెండేళ్లయిందని, అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ కారణంగా ఈ ప్రాంతంలో మురుగునీరు నిలిచిపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుతుందన్నారు. కూరగాయలు విక్రయించే వారి పరిస్థితి పూర్తి అధ్వాన్నంగా తయారైందని, దుర్గంధ పరిసరాల్లో నిత్యం కూర్చుని విక్రయాలు జరుపుతుండడం వల్ల అనేక మంది అనారోగ్యం బారిన పడుతున్నారని తెలిపారు. మురుగు కాలువను తక్షణమే నిర్మించాలని కోరుతూ ఎనిమిది నెలల క్రితం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించినప్పటికీ, నగర పాలక సంస్థ పాలకవర్గం, అధికారుల్లో ఇప్పటి వరకు చలనం రావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ గెస్ట్ హౌస్ పాములకు, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందని, చెత్త చెదారంతో నిండిపోయిన పరిసరాలు తీవ్ర దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు వర్గ పోరును పక్కకు పెట్టి వెంటనే సమస్యలు పరిష్కరించాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దన్నా సింగ్, జీడి రమేష్, ముక్క భాస్కర్, సలిమొద్దిన్, అనిల్ కుమార్ గుప్తా, మెతుకు కాంతయ్య, నెల్లి నరేష్, కీర్తి కుమార్, శివరాం, సిరాజొద్దిన్, షాహిద్, మహమ్మద్ భారీ, జాఫర్, అశ్రాఫ్, అజ్మత్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పై అనుచిత వ్యాఖ్యలను సహించేది లేదు

### కౌషిక్ రెడ్డి వ్యాఖ్యలు సరైనవి కావు

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామారావు

ఇల్లందకుంట, ఏప్రిల్ 28 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ పట్ల అనుచిత వ్యాఖ్యలకు పాల్పడితే సహించేది లేదని సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇంగిలే రామారావు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ఆవిర్భావ సభలో ఎమ్మెల్సీ కౌషిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్ల చేసిన వ్యాఖ్యలు సరైనవి కావన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జైల్లో పెడతామని బెదిరిస్తే ఊరుకునేది లేదన్నారు. అధికార పార్టీ అని, పోలీసులు తమ ఆధీనంలో ఉన్నారనే విధంగా కౌషిక్ రెడ్డి వ్యాఖ్యలకు పాల్పడితే సహించేది లేదని తెలిపారు. ఓ వైపు అకాల వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయి రైతులు ఆవేదన చెందుతుంటే, పార్టీ ఆవిర్భావ సభల పేరిట బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు సంబరాలు చేసుకోవడం సిగ్గు చేటని రామారావు వ్యాఖ్యానించారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు పది వేల రూపాయలు అందిస్తామని కెసిఆర్ ప్రకటించి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు అందించిన పాపాన పోలేదన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 20 వేల రూపాయల పరిహారాన్ని తక్షణ మే అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కనుమల సంపత్, శనిగరపు రాము, గోడిశాల పరమేష్, గుండారపు సాయికుమార్, ఎడ్ల కిషన్ రెడ్డి, భోగం సాయి, రావుల వెంకటేష్, పైడిపల్లి దేవేందర్‌రాజు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.



### ఆస్తిపన్ను ఆదివారం కూడా చెల్లించవచ్చు

### మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్



మెట్‌పల్లి, ఏప్రిల్ 28 (మనం న్యూస్): సెలవు దినమైన ఆదివారం కూడా ఆస్తి పన్ను చెల్లించేలా ఏర్పాట్లు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఆస్తి పన్ను చెల్లించిన వారికి రసీదులు అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023- 24 సంవత్సరానికి చెందిన ఆస్తి పన్ను చెల్లించే వారికి తెలంగాణ ప్రభుత్వం మొత్తం నుండి 5% రాయితీ కల్పించిందన్నారు. ఈ అవకాశం ఈనెల 30 వరకు వర్తిస్తుందన్నారు. చివరి రోజు ఆదివారం అయినప్పటికీ మున్సిపల్ కార్యాలయం తెరిచి ఉంటుందని, ఈ అవకాశాన్ని పట్టణ ప్రజల ఉపయోగించుకొని సకాలంలో ఆస్తి పన్ను, నల్ల బిల్లులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వో ఉమాదేవి, ఆర్ఐ అక్షయ్ కుమార్, ముజీబ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే అన్నదాతలకు ఇబ్బందులు

### తెలంగాణలో ప్రత్యేక వ్యవసాయ బీమా ప్రవేశపెట్టాలి

### బిజెపి జాతీయ నాయకులు సుగుణాకర్ రావు



కరీంనగర్, ఏప్రిల్ 28 (మనం న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం అనుసరించిన నిర్లక్ష్య వైఖరి కారణంగానే అన్నదాతలకు తీవ్ర ఇబ్బందు లెదురవుతున్నాయని బిజెపి జాతీయ నాయకులు పొల్సాని సుగుణాకర్‌రావు ఆరోపించారు. సకాలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు సౌకర్యాలను కల్పించడంలో కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. శుక్రవారం నగరంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సుగుణాకర్‌రావు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో సరైన వసతులు కల్పించకపోవడం వల్లనే అకాల వర్షాల వల్ల ధాన్యం నీటి పాలై అన్నదాతలకు నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో రైతులకు వర్తింపజేస్తే మేలు చేకూరేదన్నారు. ఈ పథకాన్ని అమలు చేయడంలో కెసిఆర్ ఎందుకు మీన మేషాలు లెక్కిస్తున్నారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ పథకం అమలు చేస్తే కెసిఆర్‌కు పేరు రాదని భ్రమపడుతున్నట్లున్నారన్నారు. రైతుల సంక్షేమం పట్ల ఆయనకు చిత్తశుద్ధి ఉంటే రైతులకు ప్రయోజనం కలిగేలా ప్రత్యేకంగా వ్యవసాయ బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని సవాల్ విసిరారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులందరికీ తక్షణమే ఎకరాకు 30 వేల రూపాయల పరిహారాన్ని అందించాలని సుగుణాకర్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పట్ల హర్షం

మెట్‌పల్లి, ఏప్రిల్ 28 (మనం న్యూస్): రాష్ట్రంలో యాసంగిలో పండిన మొక్కజొన్న పంటను మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలు జారీ చేయడం పట్ల తెలంగాణ రైతు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న పంటకు మద్దతు ధర లేక ఏక్కడ అమ్ముకోవాలో తెలియక అల్లాడుతున్న రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కేసీఆర్ స్పందించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 1962 మద్దతు ధరతో కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేయడం హర్షనీయమన్నారు. మొక్కజొన్న రైతులకు 200 రూపాయల బోనస్ ను అదనంగా కల్పించి అందించాలని రాష్ట్ర ప్రభుత్వా న్ని కోరారు. మొక్కజొన్న పంట కోతల ప్రారంభ సీజన్ లో బహిరంగ మార్కెట్లో క్వింటాలుకు 2500 రూపాయలకు పలికిన ధర ప్రస్తుతం ప్రైవేటు వ్యాపారులు సిండికేట్ గా మారడంతో 1600 రూపాయలకు తగ్గించారన్నారు. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్న సిఎం నిర్ణయం వల్ల మొక్కజొన్న రైతులకు మేలు చేకూరుతుందని నర్సారెడి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు సిఎం కెసిఆర్‌తో పాటు వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు ఐక్య వేదిక నాయకులు మామిడి నారాయణరెడ్డి, గురజాల రాజిరెడ్డి, కాటి పెళ్లి నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

